క్లుప్తంగా


జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



బుక్కపట్నంలో ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయశాంతమ్మ, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, మండల బూత్ లెవల్ మేనేజర్ పతంజలి, మైనార్టీ మండల కన్వీనర్ కదీర్, ఎస్సీ కాలనీకి చెందిన నీలూరీ ఈశ్వర్, పూలకుంట్ల నాగభూషణ, చిట్రా నారాయణస్వామి, శీనా, డీలర్లు నాగభూషణ, బోసే గంగాధర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు



పుట్టపర్తి టౌన్: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు మంగళవారం శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖశాంతులు, సిరి సంపదలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని శ్రీరామచంద్రున్ని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించుకుందాం



భైరాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

కొత్తచెరువు: సత్యసాయి జిల్లా సాధకుడు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే బావమరిది రాఘవరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం భైరాపురం పంచాయతీలోని గౌనికుంటపల్లి, ఓబుళదేవరపల్లి, సాయినగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిశీలకుడు ఆవుటాల రమణారెడ్డి, ఎంపీపీ భర్త రెడెప్పరెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్,మాజీ సర్పంచ్‌లు జనార్ధనరెడ్డి, శివారెడ్డి, లోచర్ల రాజారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రామోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగరాజు, డీలర్లు కృష్ణారెడ్డి, పెయ్యల శ్రీనివాసులు, నాయకులు బర్రా నాగరాజురెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలాజీ నాయక్, నాగశంకర్, శశిరెడ్డి, నాగిరెడ్డి, నారప్ప, కులశేఖర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే

కదిరి అర్బన్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఫేర్‌వెల్‌డే కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి వ్యవసాయశాఖ ఏడీ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే కష్టపడే తత్వం అలవాటు చేసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



బ్రాహ్మణపల్లి తండాలో ప్రచారం చేస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

పుట్టపర్తి రూరల్: ప్రజాశ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న వైఎస్సార్ సీపీని మరోసారి ఆశ్వీరదించాలని దుద్దుకుంట అపర్ణారెడ్డి కోరారు. మంగళవారం బ్రాహ్మణపల్లి తండాలోని బీసీ కాలనీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న శ్రీధర్‌రెడ్డిని ఆశ్వీరదించాలని కోరారు. పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్ శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు కవిత, లక్ష్మీదేవి, సాయిగీత, సూర్యాగౌడ్, పరుషురాంనాయక్, చెరువు భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఫీ, పరిశీలకులు రమనారెడ్డి, నాగభూషణ, నాయకులు లింగాల భాస్కర్ రెడ్డి, సోముశేఖర్‌రెడ్డి, సార్థసారథిరెడ్డి, దుంగావత్ రమేష్‌నాయక్, రవినాయక్, విజయ్ నాయక్, సతీష్‌నాయక్, కడప రాజా, రాజారెడ్డి, గోపాల్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, రామస్వామి, నారాయణరెడ్డి, మహిళా విభాగం కార్యదర్శి సాయిలీలారెడ్డి, జిల్లా కార్యదర్శి కవిత, కన్యాకుమారి పాల్గొన్నారు.

చంద్రబాబుకు బుద్ధి చెబుదాం

- ఆత్మీయ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి





పెడబల్లిలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రంలో అభ్యర్థులు శాంతమ్మ, మక్బూల్ అహ్మద్, నాయకులు, గాండ్లపెంటలో హాజరైన జనం

కదిరి/ఎన్పీకుంట: ఓటమి భయంతోనే కుట్రలు, కుతంత్రాలు చేస్తున్న చంద్రబాబు, కూటమి నేతలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుదామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పెడబల్లిలో అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, యువ పారిశ్రామికవేత్త ముసల్‌రెడ్డి గారి హరీష్‌రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి మంత్రి, వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మతో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పెడబల్లికి చేరుకోగానే స్థానిక నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న జనరంజక పాలన చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఓటమి భయంతోనే పొత్తులు పెట్టుకున్నాయన్నారు. గడిచిన ఐదేళ్లలో రెండేళ్లు కరోనాతో ఇబ్బందులు ఎదుర్కొన్నా ఇచ్చిన ప్రతి హామీని జగనన్న పూర్తిగా అమలు చేశారన్నారు. ఒక వైపు సంక్షేమాన్ని అందిస్తూ మరో వైపు విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్‌ను, ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు బత్తల వెంకటరమణ, బత్తల హరిప్రసాద్, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సీనియర్ నాయకులు బాలకృష్ణనాయుడు, రామచంద్రారెడ్డి, విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

తొలి సంతకం వలంటీర్ల నియామకంపైనే..

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే తొలి సంతకం వలంటీర్ల నియామకం ఫైల్‌పై చేస్తానని ఇప్పటికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని, వలంటీర్ వ్యవస్థకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక దత్తా ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూరల్ మండల కార్యకర్తల సమావేశానికి మంత్రి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయశాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ వజ్ర భాస్కర్‌రెడ్డి, కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్‌తో కలిసి హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో చంద్రబాబు హైదరాబాదులో ఇంటికే పరిమితమయ్యాడని, కానీ వలంటీర్లు ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత డా. బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ లింగాల మధుసూధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనంద్‌నాయక్, నేతలు ప్రభాకర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, మణికంఠనాయక్, కో ఆప్షన్ అల్లాబకాష్ ఉన్నారు.

కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

తనకల్లు: పార్టీకోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకూ వైఎస్సార్‌సీపీలో గుర్తింపు ఉంటుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కొక్కంటి క్రాస్‌లోని పోలం సిద్దారెడ్డి ఫంక్షన్ హాల్లో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కదిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ గెలిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, సీఈసీ సభ్యుడు జక్కల ఆదిశేషు. కదిరి ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, యువనేత ఎంజీ రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ఏకైక నేత జగన్



సీఎస్ అబ్దుల్‌రవూఫ్‌ను పార్టీలోకి స్వాగతిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

గాండ్లపెంట: ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గాండ్లపెంటలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాలు సమీపంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి మంత్రి హాజరయ్యారు. తొలుత మంత్రికి నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. మునగలవారిపల్లి రోడ్డునుంచి సభావేదిక వరకు రోడ్ షో నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోనూ ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ లబ్ధి చేకూరిందా లేదా అన్నది ఆలోచించాలన్నారు. అన్ని వర్గాలకు సీఎం వైఎస్‌జగన్ మేలు చేకూర్చారన్నారు. చంద్రబాబు 2014లో 600లకు పైగా హామీలిచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసగించారన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల హామీలు 99.95 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. కుల,మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కరరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, లీగల్ సెల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వరరెడ్డి, మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, సాదత్‌అలీఖాన్, హిందూపురం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, ఎంపీపీ తాతం జగన్మోహన్, సర్పంచ్‌లు రహంతుల్లా, బుక్యా రవీంద్రానాయక్, నాగభూషణంరెడ్డి, బుక్యా శాంతమ్మ, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, బీసీసెల్ ఉపాధ్యక్షుడు జక్కల నరసింహగౌడ్, మైనార్టీ కార్యదర్శి బహువుద్దీన్, ఎంపీటీసీలు ఇక్బాల్ ఖమర్ జహాన్, భారతి ప్రతాపరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగదీశ్వరరెడ్డి, గోపాల్ నాయక్, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మాజీ జెడ్పీటీసీ, మాజీ జెడ్పీకో ఆప్షన్ సభ్యుడు సీఎస్ అబ్దుల్ రవూఫ్‌కు మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కురుమామిడి, తూపల్లి, కత్తివారిపల్లి, సోమయాజులపల్లి, ఎనుములవారిపల్లి, కటకంవారిపల్లి, మునగలవారిపల్లి, గాజులవారిపల్లితండా, తదితర గ్రామాలకు చెందిన దాదాపు 300 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జౌకల, కొట్టువారిపల్లి, యర్రగుండువారిపల్లి, ఎగువ, దిగువ గువ్వలపల్లి, సానేవారిపల్లి, బాలప్పగారిపల్లి, కంచవాండ్లపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల కాలంలో ఆయా కుటుంబాలకు జరిగిన మేలును తెలియజేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పల్లె రఘునాథరెడ్డి అమడగూరు మండలానికి చేసిందేమీ లేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మండల వ్యాప్తంగా 14 గ్రామాలకు తారురోడ్లతో పాటుగా అన్ని గ్రామాల్లో సీసీరోడ్లను వేశామన్నారు. తమ పాలనలో ఎలాంటి వర్గ విభేదాల్లేకుండా సంక్షేమ పథకాలన్నీ వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే అందించామన్నారు. అడిగిన వారందరికీ ఇంటి పట్టాను అందించి జగనన్న ఇళ్లను మంజూరు చేసి అక్క, చెల్లెమ్మలకు అండగా నిలిచామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున కల్లిబొల్లి మాటలు చెప్తూ కూటమి నాయకులు ఇళ్ల వద్దకు వస్తే ఏం చేశారని నిలదీసి మన ప్రభుత్వం చేసిన మేలును వారికి చూపించాలన్నారు. ఎవరి మాటలు నమ్మకుండా ఎన్నికల్లో మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటేసి మీ బిడ్డ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ కవితా శివశంకర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, మాజీ జెడ్పీటీసీ పొట్టా పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ, ఎంపీటీసీ లక్ష్మీపతి, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, అమరనాథరెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాసులు, కొండారెడ్డి, మాధవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సేవేనాయక్, అశ్వర్థప్ప, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి నియోజకవర్గంలో గురువారం నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నామినేషన్లు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ స్వీకరిస్తామన్నారు. అసెంబ్లీకి ఫారం 2బీ ద్వారా నామినేషన్ వేయవచ్చన్నారు. పార్టీల అభ్యర్థులకు నలుగురు, ఇండిపెండెంట్ అభ్యర్థికి 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. వాహనాలను వంద మీటర్ల అవతల ఉంచాలని, ఎటువంటి అలజడి ఉండరాదన్నారు. సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అభ్యర్థులు ఫారం ఏ, ఫారం బీ ఒరిజినల్ సమర్పించాలన్నారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాలో చిత్రీకరించనున్నట్లు చెప్పారు. ఈ నెల 25 మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లు దాఖలు చేయడానికి వీలుందన్నారు. తహసీల్దార్లు వేణుగోపాల్, భారతి, కళావతి, నాగభూషణ, ఖాజాబీ, రామనారాయణరెడ్డి, ఈడీటీ నరసింహులు, మనోజ్‌కుమార్‌రెడ్డి, ఉదయ్, మంజుల, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ

శ్రీధర్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందాం

ఓడీచెరువు: పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని ఆయన తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఆయన మామిళ్ళకుంట్లపల్లి, సుందరయ్య కాలనీ, ముక్కండ్లవారి కొత్తపల్లి, వడ్డివారిపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ రాజు నాయుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టా రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచులు తొట్లి రంగారెడ్డి, జగన్‌మోహన్‌చౌదరి, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, సచివాలయ కన్వీనర్ క్రిష్టారెడ్డి, మాజీ సర్పంచులు చింతా కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సీనియర్ నేతలు చింతా రామచంద్రారెడ్డి, తిరుపతయ్య, బాలక్రిష్టారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బయపరెడ్డి, మోహూర్‌రెడ్డి పాల్గొన్నారు.



మామిళ్లకుంట్లపల్లిలో ప్రచారం చేస్తున్న కిషన్ రెడ్డి

నీటి సమస్య తలెత్తకుండా చూడండి

ఎన్పీకుంట: గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ ఈటె రాము అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. వేసవి నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు ఏపీఓ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలో నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. ఎంపీడీఓ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ సంపూర్ణ, ఎంపీటీసీ క్రిష్ణమ్మ, సర్పంచ్ రాధ, అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

తలుపుల: ఉడమలకుర్తి, ఓబులరెడ్డిపల్లి, తలుపుల పంచాయతీ పరిధిలో వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు.ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేశారు. రాజీనామా చేసిన వారిలో ముకేష్, యామిని, అనిల్ గౌతమ్, మమత, వెన్నెల, కావ్య, అంజినమ్మ, బాబాజీ పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండలంలోని పోతులకుంట, భైరాపురం గ్రామాలకు చెందిన 25 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామాచేశారు. మంగళవారం వారు ఎంపీడీఓ సిద్దారెడ్డికి రాజీనామా పత్రాలను అందించారు.

సంక్షిప్త సమాచారం

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని సత్యసాయినగర్‌కు చెందిన స్టోర్ డీలర్ వన్నూరప్ప మృతి చెందాడు. మంగళవారం మృతుని ఇంటికి వెళ్లి డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి పరంధామరెడ్డి, కౌన్సిలర్ రమాదేవి, డీలర్లు బెస్త వెంకటరమణ, అంకె నరసింహులు, దాసరి రాము, వెంకటేష్, రామంజినేయులు మృతుడి భార్యకు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు.

విద్యుత్ తీగలు తగిలి బాలుడికి తీవ్రగాయాలు

ముదిగుబ్బ: మలకవేమల క్రాస్‌లో మంగళవారం సాయంత్రం మిద్దెపై ఆడుకుంటున్న ఓ బాలుడికి విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. రామాంజినేయులు నాయక్ కుమారుడు భువనేశ్వర్ తన మిత్రులతో కలిసి మిద్దెపై ఆడుకుంటుండగా విద్యుత్ తీగాలు తాకాయి. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలున్ని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గించొద్దు

తలుపుల: సార్వత్రిక ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించమని మంగళవారం ఎస్ఐ దిలీప్‌కుమార్ హెచ్చరించారు. బండ్లపల్లి, సంగటివారిపల్లి, వేమలగొందిలో ఎస్ఐ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతూరులో బుధవారం జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం నియోజకవర్గంలోని తహసీల్దార్లు, సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లకు ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి ఈవీఎంలో బ్యాలెట్ పేపర్లు అమర్చే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రమేష్, శివశంకర్‌నాయక్, నజమాభాను, సరస్వతి, ఉప ఎన్నికల తహసీల్దార్ షణ్ముఖయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ధర్మవరం అర్బన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అగ్నిమాపక అధికారి రాజు ఆధ్వర్యంలో మాంగళ్య షాపింగ్‌మాల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ నేత మృతి

ధర్మవరం అర్బన్: వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత, మున్సిపల్ కాంట్రాక్టర్ వాయల్పాడ్ ఇనాయతుల్లా మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి మృతుడి ఇంటికి వెళ్లి ఇనాయతుల్లా మృతదేహానికి నివాళులర్పించారు.



ఇనాయతుల్లా(ఫైల్)

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం: పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ క్యాలెండర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. నాయీ బ్రాహ్మణులకు గుర్తింపునిచ్చి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని నాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్ల పుల్లయ్య, డైరెక్టర్ శ్రీనివాసులు, ఎల్లనూరు ప్రసాద్, నాయకులు ఆంజనేయులు, రాము, లింగమయ్య, శివరాం, పోతలయ్య, తిరుమల, ఈశ్వరయ్య, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

54 మందికి ఉద్యోగాలు



ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం తృతీయ సంవత్సర విద్యార్థులకు జాబ్ అచీవర్స్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా వ్యవసాయశాఖ ఏడీ సత్యనారాయణ హాజరయ్యారు. గత మార్చి నెలలో జాబ్ మేళా జరిగింది. ఇందులో కళాశాలకు చెందిన 56 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా.. అందులో 54 మంది చెన్నైలోని రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి నియామక ఉత్తర్వులను ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సంకీర్తన్ అందజేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఆటోడ్రైవర్ మృతి



సాకే జయప్ప(ఫైల్)

బత్తలపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు..డి.చెర్లోపల్లికి చెందిన సాకే జయప్ప(50) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం బత్తలపల్లి నుంచి స్వగ్రామానికి ఆటోలో ఒక్కడే బయలుదేరాడు. బత్తలపల్లి దాటిన తరువాత గణేష్ సిమెంట్ పెళ్ల ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డుపై కుక్క అడ్డురాగా దానిని తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి రోడ్డుపై ఆటో బోల్తా పడింది. ఈక్రమంలో ఆటో మీద పడి తలకు తీవ్రంగా గాయమైంది. స్థానికులు వెంటనే క్షతగాత్రున్ని ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. తర్వాత అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో అక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి దిల్‌దార్ కుటుంబ సభ్యులు



పార్టీలోకి చేరిన యూనీస్, యువకులు

కదిరి టౌన్: టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రధాన అనుచరుడు, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు దిల్‌దార్ కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. దిల్‌దార్‌అల్లుడు యూనీస్, అతడి మిత్రులు 100 మంది మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి వారికి కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు.

85 ఏళ్లు పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు

అమడగూరు: 85 ఏళ్లు నిండిన వారికి ఇంటి నుండే ఓటు వేసుకునే వెసలుబాటును కల్పించినట్లు తహసీల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఈసీ ఆదేశాల మేరకు 85 ఏళ్లు పైబడిన వారిని ఇప్పటికే గుర్తించామని, వారందరికీ ఫారం-12డీని పంపిణీ చేయాలన్నారు.